



'ఎవరండీ లోపలా?'

తలవాకిలి మెట్లమీద నిలబడి ఆ అమ్మాయి మూడోసారి కేక పెట్టింది.

లోపల నరమానవులెవరూ ఉన్న అలికిడి అయినా కాలేదు. కాని లోపల ఎవరో ఉండే ఉండాలి. ఎందుచేతనంటే వాకిలి తలుపు లోపలివైపు గడియ వేసి ఉన్నది.

నెత్తిన ఎండ మాడ్చేస్తున్నది. కింద నాప రాళ్ళకు కాళ్ళు కాలుతున్నాయి.

ఆ అమ్మాయి మొహమాటం విడిచిపెట్టి తలుపు తపా తపా తట్టింది. నాలుగైదు సార్లు బలంకొద్దీ తట్టి జాగ్రత్తగా ఆలకించింది.

అవును, ఈసారి లోపల ఎవరో కదులుతున్నారు. ఏదో కిర్రుమని చప్పుడయింది. ఒక తలుపు తెరుచుకున్నట్టుంది. తరవాత కాస్సేపు నిశ్శబ్దం. అడుగుల చప్పుడు, గడియ తీసిన చప్పుడై మరుక్షణం తలుపు తెరుచుకున్నది.

తలుపు తెరిచిన యువకుడు తలుపుతట్టిన పిల్లకేసి ఆశ్చర్యంతోనూ, కొంత ఆనందంతోనూ, ప్రశ్నార్థకంగానూ చూశాడు.

సగం అతని చూపుకూ, సగం తనపని చెప్పటానికి బిడియపడుతున్నట్టు ఆ అమ్మాయి. 'మీ ఇంట్లో కాస్త జల్లెడ ఉంటే ఇస్తారా? మూడు గడపలు ఎక్కి దిగాను, ఎవరింట్లోనూ జల్లెడ లేదు... మేం ఈ పక్కయింట్లో చేరాం— ఇంతకుముందే మా నాన్నగారు బజారుకు వెళ్లారు. కొన్ని సామాన్లు పట్టుకొచ్చి, మళ్ళీ వెళ్ళారు. ఆయనకేమీ తెలీదు, పాపం. అవాల నిండా తుక్కూ, దూగరా, పిండినిండా పురుగులూ—'

తను ఇదంతా ఎందుకు చెబుతున్నదీ తెలీక ఆ అమ్మాయి అకస్మాత్తుగా ఆగింది.

'ఎంత అందంగా ఉంది! ... బొమ్మలు కార్లే ఉంది... బోళామనిషి... ఎట్లా మాట్లాడుతు పోతున్నదో! ... వెర్రిబాగుల్ది కాదు—

"మూర్తి"

అయితే అట్టా బిడియంగా నవ్వ లేదు...ఎంత సేపు చెబుతుంది! ఏమిటి చెబుతున్నది?' అని తలుపు తెరిచిన కుర్రాడు, ఆపిల్ల మాట ఒక్కటీ వినకుండా, తనలో తాను మాట్లాడుకో సాగాడు.

ఆమె మాట్లాడటం మానెయ్యగానే అతను మర్యాదకు, 'అట్లాగా?', అన్నాడు.

'జల్లెడ ఉందా?' అన్నదామె మొదటికొచ్చి

'జల్లెడా?' అన్నాడతను, ఆమాట కొత్తగా వింటున్నవాడల్లే. 'ఉండొచ్చు. ఉంటే ఉంటుంది. ఎందుకుండదూ- జల్లెడా?' అంటూ లోపలికి పోసాగాడు. కొద్దిదూరం పోయి, వెనక్కుతిరిగి చూసి 'ఎండలో నిలబట్టం దేనికి? లోపలికి రాకూడదూ?' అన్నాడు.

కొంచెం అనుమానించి ఆ అమ్మాయి లోపలికి వెళ్ళింది. అతను శేరుగా లోపలికి వెళ్ళిపోయినాడు. ఆమె వరండాలో స్తంభం ఆనుకుని నిలబడింది.

అతను లోపల ఏదో చప్పుళ్లు చేస్తున్నాడు గాని ఎంతకూ బయటికి రాలేదు. మామూలుగా జల్లెడ వెతకటానికి పట్టవలసిన కాలానికి మూడింతలో నాలుగింతలో గడిచిందని తోచిన మీదట ఆమె, 'కనిపించకపోతే పోనివ్వండి' అన్నది.

'కనిపించ కేం చేస్తుంది? చిక్కేమిటంటే అమ్మా వాళ్ళూ ఊళ్లో లేరు. ఉంటే ఈపాటికి దొరుకును. ఎక్కడో ఉండే ఉంటుంది' అని లోపలినుంచి వెలువడిన మాటలు ఆమెకాట్టే ఆశ కలిగించలేదు.

కాని ఇంతలోనే అతను బయటికి వచ్చాడు— బియ్యం జల్లెడతో.

దాన్ని చూడగానే ఆపిల్ల ఓపిక లేకపోయినా, విరగబడి నవ్వింది.

'ఆ జల్లెడ కాదండీ. పిండి జల్లెడ' అన్నది నవ్వు తమాయించుకుని.

'అంటే, తీగెల జల్లెడా?'

'అవును.'

'అది ఇందాక ఎప్పుడో కనిపించింది.'

మళ్ళీ లోపలికి వెళ్ళాడు. కాని త్వరలో బయటికి రాలేదు.

'చిత్రం! అయిదునిమిషాలకిందట చూశా... ఏది కావాలన్నప్పుడు అదే కనిపించదు... ఇంతలో ఎక్కడపెట్టానో' అనే మాటలు మాత్రం బయటికి వచ్చాయి.

'మీకు చాలా శ్రమ అవుతున్నది' అన్నదామె, ఏదన్నా అంటే బాగుంటుందని.

'శ్రమ ఏమీ లేదు. చేతినిండా మసిమాత్రం అవుతున్నది... ఈవంటింటికి ఏనాడూ సున్నం కొట్టిన పాపాన పోలేదు... ఇదుగో, తీగె జల్లెడ' అన్నాడా యువకుడు వంటింట్లోనుంచి— తాను 'ఇదుగో' అనగానే ఆ అమ్మాయికి జల్లెడ కనిపించినట్టు.

తీరా బయటికి తెస్తే ఆ జల్లెడ ఉపయోగించే స్థితిలో ఉన్నట్టు కనపడ్లేదు.

'ఇదెందుకూ పనికొస్తుం దనుకోను. ఈ అంచున అంగుళంమేర అల్లిక చినిగిపోయింది. మధ్యమధ్య పెద్ద కంతలు...' అన్నాడు అతను దాన్నివ్వటానికి తనకే నామోషీ అన్నట్టు.

'ఫరవాలేదు. కాగితం ముక్కలో, గుడ్డ పీలికలో అడ్డంపెట్టుకుంటాం' అన్నదా అమ్మాయి.

జల్లెడ చేతులు మారింది.

'పని కాగానే తెచ్చిస్తాను' అన్నదామె వెనక్కు తిరుగుతూ.

'తొందరలేదు. ఇవాళా రేపూ మావాళ్లు రారు. మా పెద్దక్కయ్య నీళ్ళాడింది. భారసాల. సాయంకాలం నేనూ పోతున్నాను. రేపు ఆదివారమేగా. ఎల్లుండి అంతా కలిసి రానే వచ్చేస్తాం' అన్నాడతను.

'వస్తా.'

'మంచిది.'

'తలుపేసుకోండి.'

'వేసుకోకపోతే మాత్రం ఇంతలో దొంగలెవరొస్తారు!' అంటూ అతను ఆమెను అనుసరించి గడపదాకావచ్చి తలుపు వేసుకుని గడియ పెట్టుకున్నాడు.

* * *

ఊరినుంచి అందరూ అంతకు పూర్వమే దిగారు. శివానందం తల్లి ముందు వంటింటో చేరింది.

'పిల్లులుగామాలు, అన్ని వస్తువులూ ఎట్లా కలయదోశాయో...అయ్యోయ్యో, ఈ బియ్యప్పిండిమీద జల్లెడమూత పెడితే, ఏదీ?' అన్నదా యిల్లాలు.



ఇంట్లో ఎవరికీ తెలీదు. ఎందుకు తెలుస్తుంది? వాళ్లూ ఆమెతో పాటు వస్తున్నవాళ్లేగా. ఈ సంగతి జ్ఞాపకం వచ్చినాక తల్లి శివానందాన్ని అడిగింది.

'ఇక్కడ జల్లెడ ఉండాలి ఏమైందిరా?'

'ఇంకా తీసుకొచ్చివ్వలేదు గాబోలు. అయినా ఎట్లా ఇస్తుంది? మనం ఇప్పుడేగా వస్తున్నాం!' అన్నాడు శివానందం.

'ఎవర్రా?'

'ఎవరేమిటమ్మా? పిండి జల్లెడమాట చెబుతున్నా.'

'ఎవరు తీసుకెళ్లారూ?'.

'నాకుమటుకేం తెలుసూ? ఇయ్యమని అడిగింది, ఇచ్చా.'

'ఎవరా అడిగింది?'

'నే నెరగను.'

'ఎరక్కపోతే ఎట్లా ఇచ్చావ్?'

'అడిగితే ఇవ్వనన్నా? లేదన్నా?'

'మీ రెవరని అడగరాదూ? అడిగిన వాళ్లందరికీ వస్తువులన్నీ ఇస్తారా? ఇదేనా నీ చదువూ?'

'ఆ అమ్మాయి ఎత్తుకు పోయిందంటావా?'

'మెల్లిగా అంటావేం?'

'ఛీ, ఛీ! అటువంటిది కాదు.'

కొడుకు మొద్దుతనం చూస్తున్నకొద్దీ తల్లికి మంటుకు రాసాగింది. కాని ఆవిడ ఏదో ఒకటి అనేలోపుగా ఆ అమ్మాయి జల్లెడతో ప్రత్యక్షమయింది.

'ఇదిగోనండీ మీ జల్లెడా!'

శివానందం తల్లి ఆశ్చర్యపోయింది.

'ఇది మాదికాదే. మాది ఇంకా చాలా పాడయింది.'

'మా నాన్నగారు బాగుచేశారు లెండి.'

'కాస్సేపు కూర్చో, అమ్మాయ్! ఎవరు మీ నాన్నగారు? మీ ఇల్లెక్కడ?' అని శివానందం తల్లి ఆ అమ్మాయితో ఆప్యాయంగా మాట్లాడ మొదలుపెట్టింది, క్షణం క్రితం ఆమెకు దొంగతనం అంటగట్టిన మాటకూడా మరిచి.

* * *

త్వరలోనే సావిత్రికీ శివానందం తల్లికీ మంచి స్నేహమయింది. సావిత్రి తండ్రి రివిన్యూ ఇనస్పెక్టరు. సావిత్రికింకా పెళ్ళి కాలేదు. తండ్రి సంపాదిస్తూనే ఉన్నాడుగాని

పెద్ద కట్నాలిచ్చి గొప్ప సంబంధాలు సంపాదించేటంత తాహతులేదు. సావిత్రికి పదహారో యేడు.

శివానందం కూడా సావిత్రితో చాలా స్నేహంగా ఉండేవాడు. ఈ స్నేహంతో పాటు ఆకర్షణ కూడా ఉన్నది. దీనిమూలంగా అతను ఒక చిత్రమైన ఇరుకులో పడ్డాడు. సావిత్రితో పరిచయం లేకుండా పక్కయింట్లో ఉండి ఆమె తనకు అప్పుడప్పుడూ కనిపిస్తున్నట్లయితే ఆమెను గురించి కలలు కనటానికీ, కళ్లతో ఆమెకు తన కోరిక తెలపటానికీ అవకాశం ఉండేది. కాని తనతో స్వేచ్ఛగా మాట్లాడుతుంది. తమ ఇంట్లో గంటల తరబడి కూచుంటుంది. అటువంటి పరిచయంలోని ఈ ఆకర్షణకి ఏరూపంలో స్థానమివ్వాలో శివానందానికి తెలిసేదికాదు. ఆమె ఎదురుగా లేనప్పుడు ఆమెకోసం తపన పడేవాడు. ఒక్కొక్క రాత్రి తెల్లవార్లూ బాధ పడేవాడు. 'ఈ క్షణాన నాకు సావిత్రి ఒంటిగా దొరికితే నన్ను నేను ఏమాత్రం నిగ్రహించుకోలేను,' అనుకునేవాడు. కాని మర్నాడు సావిత్రి ఎదురుగా కనిపించినప్పుడు ఏ ఆవేశమూ ఉండేదికాదు సావిత్రితో మాట్లాడటంచేత కలిగే సంతృప్తే చాలు నన్నట్లుండేది.

'ఇటువంటి వింత పరిస్థితి నాకుతప్ప ఈ ప్రపంచంలో ఇంకెవరికీ ఉండదు.' అనుకున్నాడు శివానందం. అరోజు కారోజు సావిత్రి తనకు ఎంత మంచి స్నేహితురాలవుతున్నదంటే ప్రేమకోసం ఆశించి ఈ స్నేహాన్ని పాడుచేసుకోవటం చాలా పెద్ద త్యాగమవుతుంది. తన ప్రేమను ఆమె నిరాకరించటమే జరిగితే ఇక మామూలు స్నేహితానికి సున్నా చుట్టినట్టే. అట్లాకాక ఆమె తన ప్రేమను ఆమోదిస్తుందా అది పెళ్ళికి దారితీయవలసిందే తప్ప గత్యంతరం లేదు. సావిత్రితో కేవలం రంకుతనం సాగిద్దామన్న దుర్బుద్ధి శివానందానికి ఏ కోశానా లేదు. ఆమెను పెళ్ళి చేసుకోవటం-అసంభవం!

తను తన తల్లిదండ్రుల్నీ, అక్క చెల్లెళ్లనీ, అన్న దమ్ముల్నీ, చుట్టపక్కాల్నీ, ఇల్లు వాకిళ్ళనీ, ఆస్తిపాస్తులనూ వదులుకోదలిస్తే, గలిస్తే, తనను పెళ్లాడటానికి సావిత్రీ, వాళ్ళవాళ్లూ ఒప్పుకుంటే గిప్పుకుంటే ఇద్దరికీ పెళ్లి అవుతుంది. లేకపోతే లేదు. తనకూ సావిత్రికీ మధ్య చాలా తలుపులు మూసికున్నాయి. అవి తెరుచుకోవు.

ఈలోపుగా సావిత్రి శివానందానికి ఇంకా దగ్గిరికి రాసాగింది. ఎప్పటికప్పుడు దతడు, 'బంధువు కాకుండా, చిన్నతనం నుంచి పరిచయమేమైనా లేకుండా ఎవరైనా ఇంత కంటె పరాయి మగవాడితో స్నేహంగా ఉండగలరా?' అనుకునేవాడు. కాని మరి వారం రోజులు గడిచేసరికి సావిత్రి అతనికి మరింత దగ్గిరిగా జరిగేది. ఆమె అతనికి సకలోపచారాలూ చేసేది. గదిలోకి వచ్చి పుస్తకాలు సర్దిపెట్టేది, కలంలో సిరా పోసి పెట్టేది. చొక్కాలు చిరుగుపడితే కుట్టిపెట్టేది. ఒంటరిగా అతనితో షికారుకూ, సినిమాలకూ వచ్చేది.

తనతో ఇంత చనువుగా ఎందుకుంటుంది? తన ప్రవర్తనగురించి ఇతరు లేమంటారు? రేపు తనకు పెళ్ళి కావటానికి ఇది ఎంత అడ్డం! తనుగాని ఆమెగాని ఎంతో సిరిపరులని లోకాన్ని నమ్మమంటే లోకం నమ్ముతుందా? ఇద్దరికీ దుర్బుద్ధిలేదు కనక సరిపోయిందిగాని, ఏదన్నా చెయ్యదలిస్తే డజన్లొద్దీ అవకాశాలు వచ్చిపోయాయి. తానూ ఆమే చెయ్యదలిస్తే ఒకరికొకరు సులభంగా అందేటంత దగ్గిర్లో ఉన్నారు. చేతులు చాచలేదు అంతే.

'ఒకవేళ నన్ను పెళ్ళాడటానికే ఈ స్నేహం నటిస్తున్నదా?' అనుకున్నాడు శివానందం క్షణంపాటు. మరుక్షణమే తన కటువంటి ఆలోచన కలిగినందుకు విచారపడ్డాడు. ఈ నీచమైన అనుమానానికి అవగింజంత ఆధారం లేదు.

సావిత్రి స్నేహం వెనక మరోభావం ఉన్నదనుకోవటానికి అవగింజంత ఆధారం లేదు.

1930లో శివానందం తండ్రి ఎవరూ ఊహించని పని చేశాడు. ఆయన తన ఉద్యోగం మానుకుని ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళాడు. నిష్కల్మషమైన రాజకీయ విశ్వాసాలతో చేసిన ఈపని ఫలితంగా ఆయన కుటుంబం ఆర్థికంగా దెబ్బతిన్నది. నెలనెలా ఆయన తెచ్చే జీతండబ్బులు పోయి అందరూ పొలంమీద ఆధారపడవలసి వచ్చింది. ఇంటి ఖర్చులు తగ్గించుకోవలసి వచ్చింది.

# 6—10—50 నుండి

## ఎల్లైడ్ ప్రొడక్షన్సువారి

# పరమానందయ్య శిష్యులు

ప్రొడ్యూసరు, డైరెక్టరు: **కె. శివరావు** (అమ్మ రామమ్మకు అంకితము)

స్టూడియో: స్టార్ కంబైన్స్.



తారాగణం:

సి. ఎస్. ఆర్.
నాగేశ్వరరావు
శివరావు
రేలంగి
రామమూర్తి
ఇమిటేషన్ ఆచారి
(తెరపై తొలిసారి)
రాజ్యం
గిరిజ
హేమలత
కనకం
సురభి బాలసరస్వతి
సీత

**6—10—50** బెజవాడ, గుంటూరు, తెనాలి, నెల్లూరు, భీమవరం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్.

**12—10—50** విశాఖపట్నం, విజయనగరం.

**13—10—50** బెంగుళూరు, మైసూరు, మచిలీపట్నం, గుడివాడ.

త్వరలో: బళ్లారి, గుంతకల్, కడప, కర్నూల్.

అతి త్వరలో: మద్రాసు, మరియు ఇతర కేంద్రములలో.

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర, దత్త మండలాలకు - ప్రీమియర్ ఫిల్మ్స్ లిమిటెడ్, విజయవాడ.
నైజాము: ప్రీమియరు పిక్చర్సు, సికింద్రాబాదు.
మైసూరు: తల్లం పిక్చర్స్ సర్క్యూట్, బెంగుళూరు.
బొంబాయి: ఎల్లైడ్ పిక్చర్సు కార్పొరేషన్, మద్రాసు, గుంటకల్, హుబ్లి, షోలాపూర్, రంగూన్.

మా రాబోవు చిత్రం: **అగ్ని మంత్రం**, డైరెక్టరు: సి. ఎస్. ఆర్.

ఈ మార్పువల్ల తనకూ సావిత్రికీ మధ్య ఉన్న తలుపుల్లో ఒకటి తెరుచుకున్నట్టు తోచింది శివానందానికి. జైలునుంచి తిరిగి వచ్చిన తరవాత తన తండ్రి హరిజనోద్యమంలో దిగటం వల్ల ఈ తలుపు మరింత బార్లా తెరుచుకుంది.

తరవాత కొద్దిరోజులకే కాటకం వచ్చి ఆ ఉన్న పొలం కాస్తా అప్పుకింద హరించిపోయింది.

దీనికి శివానందం చాలా సంతోషించాడు. తనకూ సావిత్రికీ మధ్య మరొక తలుపు తెరుచుకున్నట్టయింది. ఇప్పుడు శివానందానికి బంధువర్గంతో గల సాంఘిక సంబంధాలు చాలా వరకు వదులయాయి. తన తండ్రి హరిజనులతో కలిసి తిరుగుతున్నాడనీ, విధవా వివాహాలూ, వర్ణాంతర వివాహాలూ ప్రోత్సహిస్తున్నాడనీ చాటుగా విమర్శించినవాళ్లు, ఆస్తి పోయిన తరవాత బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇక శివానందం ఉద్యోగంచేసి తన బతుకు తాను బతుకుతూ తన కుటుంబాన్ని పోషించవలసిన అవసరం ఏర్పడింది. ఇది తనకు ఒక విధమైన విమోచనం కాదా? అదివరకు ఆస్తీ, తండ్రి సంపాదనా తనకు ఉపయోగపడ్డాయంటే అంతవరకు తన స్వాతంత్ర్యాన్ని కూడా అరికట్టాయి. ఇప్పుడు తన ఇష్టం వచ్చిన మనిషిని పెళ్ళాడటానికి అడ్డపడగలవాళ్లెవరు? బంధువులా? హహ్హా! తన సంపాదనమీద ఆధారపడే తన వాళ్ళా? ఒక్కనాటికీ కాదు.

'నాకూ సావిత్రికీ మధ్య ఇంకొక్క తలుపే మూసికుంది—ఉద్యోగం', అనుకున్నాడు శివానందం.

అతని అదృష్టం బాగుంది. స్నేహితుల సహాయం లభించింది. ఉద్యోగం దొరికింది. కాని పరాయి ఊళ్లో.

'ఎందుకురా పరాయి ఊరు పోవటం? ఈ ఊళ్ళోనే ఉద్యోగం దొరుకుతుంది. ఈ నెలాఖరుకు తప్పక ఇస్తానని బ్యాంకు ప్రెసిడెంటు చెప్పాడు', అన్నాడు తండ్రి.

ఉన్న ఊళ్లో ఉద్యోగంకోసం చేతికివచ్చిన ఉద్యోగం మానుకోవటానికి నిశ్చయించాడు శివానందం. కారణం మరేమీ లేదు—సావిత్రిని వదిలి వెళ్ళటం ఇష్టంలేక.

బ్యాంకు ప్రెసిడెంటు అన్నమాట నిలబెట్టుకున్నాడు. అపాయింటుమెంటు ఆర్డరుకూడా వచ్చింది. ఆ రోజే శివానందం సావిత్రిని ఊరి బయటికి షికారు తీసుకువెళ్ళాడు.

ఇద్దరూ కాలవ గట్టుమీద ఒకచోట కూచున్నారు.

'పాపం, చాలా చిక్కులుపడ్డారు. మీకు మళ్ళీ ఉద్యోగం అవుతున్నది కనక ఇక చెడ్డ రోజులు గడిచిపోయినట్టే' అన్నది సావిత్రి.

శివానందం జవాబు చెప్పలేదు. తీరా అతను నోరువిప్పి వేరేవిషయం మాట్లాడాడు.

'నీకు పెళ్ళి సంబంధం చూస్తున్నారుటగా?'

'నాలుగేళ్ళనించీ చూస్తూనే ఉన్నారు—నా తలవెంట్రుకలన్ని సంబంధాలు. అయేవీ పెట్టేవీ కావు' అన్నది సావిత్రి.

'నన్ను పెళ్ళి చేసుకోవటానికి ఇష్టపడతావా?'

'మిమ్మల్నా? ఎట్లా?'

'ఏం?'

'అడ్డాలేమిటో మీకు తెలియవా?'

'శివానందం కాలవలో నీళ్ళకేసి చూస్తూ, 'తెలుసు...అనుకూలాలేమైనా ఉన్నాయా అని ఆలోచిస్తున్నా' అన్నాడు.

సావిత్రి జవాబు చెప్పలేదు.

శివానందం ఆఖరుతలుపు తన చేత్తోనే తెరిచాడు. కాని అతనూహించినట్టు ఆతలుపువెనక సావిత్రి తనకోసం నిలబడలేదు. సావిత్రికి బదులు అక్కడ పెద్ద గోడమాత్రమే గోచరించింది. ఆ గోడ అవతల ఎక్కడో ఉన్నది సావిత్రి. ఆ గోడ ఎటువంటిదో, దాని స్వరూపమేమిటో శివానందానికి స్పష్టంగా తెలియదు . ఆ గోడకు ఆర్థికస్వరూపం ఉన్నదని అనుమానించాడు.

'నాన్నా, నాకీ ఊళ్ళో ఉద్యోగం ఇష్టం లేదు. నేను వెళ్ళిపోయి ఆ రెండో ఉద్యోగంలో ప్రవేశిస్తాను' అన్నాడు శివానందం.

'ఎందుకురా ?' అన్నాడు తండ్రి ఆశ్చర్యంతో.

శివానందం చెప్పలేదు. అతనికి ఉద్యోగం ఉందో పోయిందో కూడా తెలీదు. సావిత్రికి సాధ్యమైనంత దూరం వెళ్ళటం కంటే అతనికి మరొక ఆశయం లేదు.